
# నవభూమి

## జిల్లా అనుబంధం

24 అక్టోబర్,2024 గురువారం పేజిలు:7

www.epaper.navabhoomi.in

# ఒకటి రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలనున్నాయి

- ప్రధాన నాయకులపైన చర్యలు తప్పవు
- ఆధారాలతో సిద్ధమైన ఫైళ్లు
- జాతీయ తెలుగు ఛానెల్ ఇంటర్వ్యూలో ..
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**(హైదరాబాద్, నవభూమి స్టేట్ బ్యూరో)-** దీపావళి రాకముందే రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ సంచలనాలు సృష్టించే పొలిటికల్ బాంబ్‌లను పేల్చేశారు. సియోల్‌లో హన్ నది పునరుజ్జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అక్కడ ఓ తెలుగు జాతీయ ఛానల్ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన పాయింట్లలో ఈ చర్యలు ఉంటాయన్నారు. దీనికి సంబంధించి ఫైళ్లు పూర్తి సాక్ష్యాధారాలతో సిద్ధమయ్యాయని మంత్రి పొంగులేటి వివరించారు. సియోల్ నుంచి మరో 2 రోజుల్లో హైదరాబాద్ చేరేసరికల్లా చర్యలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కేవలం కక్ష సాధింపులా గాక పూర్తిగా ఆధారాలతో చర్యలు ఉంటాయని, ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదన్నారు. తొందరపడి ఎటువంటి ఆధారాలు లేకుండా వెళ్లబోమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలు ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముఖ్యంగా ఫైళ్లు సాయంతో ముందుకు వెళ్లబోతున్నామని సంచలనాలకు మంత్రి తెరతీశారు.

## పాల్వంచ ఆస్పత్రి వంద పడకలుగా

# 'అప్ గ్రేడ్'కు అనుమతులు

- కొత్తగూడెం ఆస్పత్రికి మరో ఐదు డయాలసిస్ మిషన్లు
- ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ వైద్య శాలలపై ప్రత్యేక దృష్టి సారించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆస్పత్రుల్లో కావాల్సిన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ, భవనాలు వంటి సమస్యల పరిస్కారంకోసం నిరంతరం చేస్తున్న కృషి ఫలితాన్ని ఇస్తోంది. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా, పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి ప్రస్తుతం 50 పడకల ఆస్పత్రిగా కొనసాగుతుండగా రోగుల సంఖ్యకు అనుగుణంగా వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని పలుమార్లు సంబంధిత మంత్రులపై వత్తిడి తెచ్చి సంప్రదింపులు జరిపిన ఫలితంగా వంద పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అనుమతులు లభించాయి. అదేవిధంగా కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో ఐదు డియాలసిస్ మేషన్లు అందుబాటులో ఉండగా మరో పది మిషన్లు మంజూరు చేయాలనీ ఎమ్మెల్యే కోరడంతో మొదటివిడతగా ఐదు మిషన్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో కొత్తగూడెం ఆస్పత్రిలో పది మిషన్లు డయాలసిస్ రోగులకు అందుబాటు లోకి రానున్నాయి. జిల్లా, నియోజకవర్గ కేంద్రంలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని పలుమార్లు సంబంధిత మంత్రులపై వత్తిడి తెచ్చిన ఫలితంగా ఈ ఆస్పత్రి ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసిన ప్రభుత్వం అందుకు సంబందించిన ఉత్తర్వులు జారీచేసింది. ఆస్పత్రుల్లో మందుల, వైద్య పరికారాల కొరతను గుర్తించి సంబంధిత ప్రతిపాదనలు వైద్యశాఖకు సమర్పించడంతో వాటిని సమకూర్చేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి జరుగుతోందని, పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. పాల్వంచ ఆస్పత్రి అప్ గ్రేడేషన్, కొత్తగూడెం ఆస్పత్రిలో దయాలసిస్ మిషన్లు పెంపు, ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు తదితర అనుమతులు లభించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని కూనంనేని తెలిపారు.

## మూడో రైల్వే లైన్ పనులను

# పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం-నవభూమిబ్యూరో:** నగరంలో చేపట్టిన మూడో రైల్వే లైన్ పనులను కమిషనర్ అభిషేక్ అగస్త్య రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రైల్వే లైన్ విస్తరణ కోసం ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.రైల్వే లైన్ కింద నుంచి మురుగు కాలువలు నిర్మాణం చేపట్టేందుకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న కాలువల వెడల్పును పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వైద్య విధాన పరిషత్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ శక్తి మేయర్ నీరజ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు.ఖమ్మంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయ ఈ క్యాంటీన్లను స్వయం సహాయక సంఘాల ఏర్పాటు చేయనున్నట్టు వారు వెల్లడించారు.

## రెండు వారాల్లో ఉద్యోగ నియామక

# ప్రక్రియ పూర్తి

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక సమీక్ష




**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** సింగరేణిలోని వివిధ ఖాళీలకు నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించి 599 పోస్టుల నియామక ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 272 పోస్టులకు గురువారం(24వ తేదీ) నుంచి సర్టిఫికేట్ వెరిఫికేషన్ మొదలవుతున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఆయన అధికారులతో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక సమీక్ష నిర్వహించారు. వీలైనంత త్వరగా పారదర్శకంగా సర్టిఫికేట్ వెరిఫికేషన్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 300 మంది కారుణ్య నియామక అభ్యర్థులకు కూడా నియామక పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఎక్స్టర్నల్ పద్ధతిలో నిర్దేశించుకున్న 599 పోస్టులను తొలిసారిగా ఆన్లైన్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, అలాగే సర్టిఫికేట్ వెరిఫికేషన్ను కూడా పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే ఇంటర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను గుర్తించి నియామకాలను చేపట్టాలన్నారు. కంపెనీలో పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు చేరుతున్న నేపథ్యంలో వారి సేవలను గనుల్లో సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదే సమయంలో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాల్లో చేరే వారిని భూ గర్భ గనుల్లో విధులు నిర్వహించేందుకు విధి విధానాలను త్వరగా తయారు చేయాలని స్పష్టం చేశారు. కంపెనీలో మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచడానికి అవకాశం ఉంటుందని, ఈ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. సుదీర్ఘ కాలంగా భూ గర్భ గనుల్లో పని చేస్తున్న సీనియర్ కార్మికులకు పదోన్నతుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని, అదే సమయంలో కొన్ని ఏరియాల్లో ఖాళీలు లేకపోవడం వల్ల కొన్ని విభాగాల్లో కార్మికులకు ప్రమోషన్లు దక్కని విషయంపై అధ్యయనం చేసి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరిన కార్మికులు గైర్హాజరు కాకుండా చూసేందుకు అన్ని ఏరియాల్లోనూ కౌన్సిలింగ్ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో సింగరేణి భవన్ నుంచి జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు, కొత్తగూడెం నుంచి జీఎం(వెల్ఫేర్, ఆర్సీ) శామ్యూల్ సుధాకర్, జీఎం(ఎంఎస్) సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్

- విద్యుత్ కనెక్షన్ కోసం లంచం అడిగిన వైనం
- రూ.26 వేలు పట్టివేత
- అదుపులో నాగరాజు
- కేసు నమోదు



# మాదిగల సమ్మేళనాలకు భారీగా తరలిరండి

### ఎస్సీ వర్గీకరణపై జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలి

### మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు



**మణుగూరు అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** మాదిగ జేఏసీ వ్యవస్థా పకులు, ఎస్సీ కార్పొ రేషన్ మాజీ ఛైర్మ న్ డాక్టర్ పిడమర్తి రవి నాయత్వంలో ఈ నెల 24 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న మాదిగల సమ్మేళనాలకు మాదిగ జేఏసీ నాయకులు, కార్యర్తలు, అనుబంధ సంఘాలు, యువజన సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీ వర్గీకరణపై జిల్లాలను యూనిట్ గా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్న మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, 60 రోజులలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ను స్వాగత్తిస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ డాక్టర్ పిడమర్తి రవి నేతృత్వంలో ఈ మాదిగల సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

జాతి అస్తిత్వం కోసం జరిగే ఈ సమ్మేళన కార్యక్రమాలకు జాతి బిడ్డలు అందరు భాగస్వామ్యం కావాలని కోరారు.

# కందిపాడులో ఆరోగ్య శిబిరం

**చర్ల అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో డాక్టర్ శ్రీధర్ గారు మెడికల్ ఆఫీసర్ చర్ల ఆదేశాలతో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం కందిపాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఆశా కార్యకర్తలు షీల్డ్ స్టాఫ్ ప్రతి ఇంటికి తిరిగి జ్వరాలను నమోదు చేసుకొని వైద్యం అందించటం జరిగింది. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగినది. గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ మీద అవగాహన పోషకాహారం మీద అవగాహన వ్యక్తిగత పరిశరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగినది. బాలింతలను దర్శించి తల్లి పాల మీద అవగాహన కల్పించి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని పిల్లలకు సరైన సమయానికి టీకాలు అందించాలని తెలియజేయడం జరిగినది. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు నుండి నమూనాలు సేకరించి వైద్యం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ కనక దుర్గ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు ధర్మారావు స్వరూప మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకులు పెంచేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బస్ స్టాప్ నుంచి పార్క్ కు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్23:** వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించారు. కమాండర్ జీపులో సుమారు 4 కిలోమీటర్ల మేర పరిధి గల వెలుగు మట్ల అర్బన్ పార్కులో ప్రయాణించి గోల్డెన్ ఓరియల్ టవర్ ఎక్కి పార్క్ చుట్టుపక్కల కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు పార్కుకు ఎంత మంది సందర్శకులు వస్తున్నారని, ఎంత ఆదాయం సమకూరుతుంది, పార్క్ నిర్వహణకు అవుతున్న ఖర్చు మొదలగు వివరాలను జిల్లా అటవీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో ఉన్న సౌకర్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో యోగా షెడ్, పిల్లల ఆట స్థలం, రాశీ, కార్తిక నక్షత్ర వనం, ఓపెన్ జిమ్, ల్యాండ్ స్కేప్ గార్డెన్, బటర్ ఫ్లై గార్డెన్, పాండ్, సైక్లింగ్ షెడ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, వాచ్ టవర్ లను సరిగ్గా వినియోగిస్తూ సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను ప్రభుత్వ పాఠశాలల పిల్లలు సందర్శించి ఆహ్లాదంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి పెంచాలని అన్నారు. బస్ స్టాప్ నుంచి వెలుగు మట్ల అర్బన్ పార్క్ వరకు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎఫ్.డి.ఓ. వి. మంజుల, ఎఫ్.ఆర్.ఓ. జి. నాగేశ్వర్ రావు, ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎఫ్.ఆర్.ఓ. పి. శ్రీనివాస్ రావు, టీం మెంబర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నిశ్చింతగా విధులు నిర్వహించేలా పిల్లల సంరక్షణ ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు







**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్ 23:** జిల్లా కలెక్టరేట్ లోని ఉద్యోగులు తమ పిల్లల్ని అప్పగించి విధులు నిశ్చింతగా, సమర్ధవంతంగా నిర్వహించే విధంగా క్రచే సెంటర్ లో పిల్లల సంరక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా కలెక్టరేట్ లోని క్రచే సెంటర్, ఫీడింగ్ రూం, ఉద్యోగుల భోజన గదులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు క్రచే సెంటర్ లో ఆహ్లాదంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువులు, క్రచే సెంటర్ కు అవసరమైన సామగ్రి ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రచే సెంటర్ లో పిల్లల సౌకర్యార్థం ఏసీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచే కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయమునకు రాగానే సంరక్షణ కేంద్రం క్రచే లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లేటప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. క్రచే కేంద్రంలో పిల్లల ఆట వస్తువులు, వారి సంరక్షణకు సిబ్బందిని కేటాయించినట్లు ఆయన అన్నారు. క్రచే సిబ్బందిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రచే సెంటర్ లో ఉన్న చిన్నారి రిషిత ను కలెక్టర్ ఎత్తుకున్నారు. ప్రజావాణికి సమస్యలు తెలిపేందుకు వచ్చే ప్రజలకు తెలిసే విధంగా, వారి సమస్యలు తెలిపేంత వరకు వారి పిల్లలను కూడా క్రచే సెంటర్ లో చూడాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేయు ఫీడింగ్ రూంను పరిశీలించి సూచనలు చేసారు. అవసరమైన ఫర్నిచర్, ఫీడింగ్ రూమ్ లో కలర్ టైల్స్ ఆకర్షణీయంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, డైనింగ్ టేబుల్, చైర్స్, సోఫా, ఏ.సి. ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, లోపలికి మహిళలు వచ్చేందుకు యాక్సెస్ కార్డులు రూపొందించాలని సూచించారు. ఉద్యోగుల భోజన గదిని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారా లేదా అని, భోజన గదిని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టరేట్ క్లీనింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో అరుణ, పీఆర్ డిఇ మహేష్ బాబు, ఏఇ చిరంజీవి, క్రచే కేంద్ర ఇంచార్జి రాణీ, ఆయా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాకు మంత్రి తుమ్మల, మూడు రోజుల పర్యటన

### ఆయిల్ పామ్ సాగు విధానంపై మరింత అధ్యయనం





**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్23:** ఆయిల్ పామ్ సాగు విధానంపై మరింత అధ్యయనం కోరుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్య టనకు వెళ్లారు. ఆయిల్పామ్ సాగు వి ధానం, నూనె గింజల ఉత్పత్తి తదితర అంశాలపై అధ్యయనం చేయటానికి మంగళవారం రాత్రి మలేషియా బయలు దేరివెళ్లారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్పామ్ ప్రాజె క్టును మరింత విజయవంతం చేయటానికిగాను తీసుకోవాల్సిన చర్య లపై ఆయన అధ్యయనం చేయనున్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, అధికా రులు సరోజిని, ఓఎస్టీ శ్రీధర్లు మంత్రితో పాటు వెళ్లారు.

# మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ఖమ్మం(క్రైం), నవభూమి, అక్టోబర్ 23:** గత నెల 21 న కొణిజర్ల పోలీస్ స్టేషన్ విధినిర్వహణలో వున్న 2000 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఇ.లోకేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఈ నేపథ్యంలో మృతిని కుటుంబ సభ్యులకు ఖమ్మం ఉమ్మడి జిల్లాకు చెందిన తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది తమవంతు సహాయంగా 2,00,000/- ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందించారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా దూరమయ్యాడం, ఆయన్నే నమ్ముకున్న ఆ కుటుంబం రోడ్డున పడవద్దని తోటి మిత్రులు ఒక్కటయ్యారు. ఆ కుటుంబానికి తామున్నామని అండగా నిలిచారు. తలా కొంత చేయి వేసి పిల్లల భవిష్యత్తుకు తమవంతు భరోసా కల్పించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

# నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన ఊగ వెంకటమ్మ ఇటీవల కాలంలో మృతిచెందంగా అదేవిధంగా కొండాపూర్ గ్రామానికి చెందిన కూరపాటి ప్రభాకర్ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది.రాయపర్తి మండలంలోని రెండు గ్రామాల నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో నిత్యవసర సరుకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్త వల్లాల సుధాకర్ ద్వారా పంపిణీ చేయించిన చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో , పాల్గొనడం జరిగింది.

# రేపు వరంగల్లులో 50 ఏళ్ల పిడిఎస్‌యు పోరాట స్ఫూర్తి సభ

**టేకులపల్లి అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** రేపు వరంగల్ పట్టణంలో జరుగు పి డి ఎస్ యు 50 ఏళ్ళ పోరాట స్ఫూర్తి సభని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ, అక్టోబర్ -12 - 13- 2024 నాటికి పిడీఎస్యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిందని, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఉద్భవించిన విప్లవ విద్యార్థి సంస్థ గత 50 ఏళ్లుగా శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తుంది. విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కొరకు, విద్యాలయాల్లో కనీస మౌలిక వసతుల ఏర్పాటుకై, విద్య వ్యాపారికరణ, కాషాయికరణను వ్యతిరేకిస్తూ అవిరామ పోరాటాలు నిర్వహిస్తుంది. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో పని చేస్తున్న సంస్థ తొలినాళ్ళలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు లాంటి ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యారు. నేటి రెండు తెలుగు రాష్ట్రాలతోనే కాకుండా సోదర విప్లవ విద్యార్థి సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై, సమాజంలో జరుగుతున్న సామాజిక పోరాటాలలో భాగస్వామ్యం అవుతుంది. దేశ వ్యాప్తంగా పెరిగిపోతున్న బ్రాహ్మణీయ




హిందుత్వ భావజాల పాసిజంకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుంది. ఈ క్రమంలో మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు సంస్థ 50 ఏళ్ల చరిత్రను సృజించుకుంటు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో అక్టోబర్ 25వ తారీఖున 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభని నిర్వహిస్తున్నట్లు, ఈ సభను విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.భరత్, డి.అరుణ్, మౌనిక, సంధ్య, కావేరి పాల్గొన్నారు.

# నగర సమస్యలపై దృష్టి సారించాలి: వై విక్రమ్

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 23:** ఖమ్మం నగరం సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కారం చేయాలని %జూవీ% పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. బుధవారం 44వ డివిజన్ %జూవీ% పార్టీ శాఖ మహాసభలు పాత %ూ=ుఖ% కార్యాలయంలో జరిగాయి. పార్టీ జెండాను సీనియర్ నాయకుడు జాన్ ఖాన్ ఎగురవేశారు. పార్టీ ఆల్ ఇండియా సెక్రటరీ సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రధాన రహదారి గా బస్సు డిపో రోడ్ 100 అడుగులు రోడ్ గా చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. చిన్నగా వున్న డిపో రోడ్ లో కాంట్రాక్టర్ ల లాభాలు కోసం గత ప్రభుత్వం డివైడర్ కట్టి విపరీతమైన ట్రాఫిక్ సమస్యను తెచ్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో అయినా వెంటనే ఖమ్మం మంత్రి చొరవ చేసి 100 అడుగుల రోడ్ గా డిపో రహదారి ని చేసి నగర ప్రజలను ట్రాఫిక్ నుంచి విముక్తి చేయాలని కోరారు. వైరా రోడ్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు %చీూ% రోడ్ ను 80 అడుగుల రహదారి గా విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమైన హాస్పిటల్స్ వుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది అని, టూ వీలర్ వాహనదారులు తప్ప కార్లు వెళ్ళే పరిస్థితి %చీూ% రోడ్ లో లేదు అని వెంటనే రోడ్ వెడల్పు




చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో పలుచోట్ల భారీ వర్షాలు ఫలితంగా అంతర్గత రహదారులు గుంటలు ఫలితంగా పూర్తిగా దెబ్బతిన్నాయి అని వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు . రాబోయే కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై దశలవారీగా ప్రజా పోరాటాలు చేయవలసి అవసరం వుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు %ాఖ% హుస్సేన్, డి నాగరాజు, షుఖుర్, మల్లికార్జున్ రెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు

# ఏఈఓని విధుల నుంచి తొలగించాలి

- ఏవోని సస్పెండ్ చేయాలి
- అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు డిమాండ్



**బోనకల్, నవభూమి, అక్టోబర్ 23:** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను తప్పుడు పంట నష్ట సర్వే చేపట్టి, అర్హులైన రైతులను నష్టపరిచిన ఏఓ, ఏఈఓ లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో అర్హులకు పంట నష్ట పరిహారం అందని విషయమై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ..... మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి, పత్తి పంటలను సిపిఐ బృందం పరిశీలించిందన్నారు. పారదర్శకంగా వ్యవసాయ అధికారులు సమగ్ర పంట నష్ట సర్వే చేపట్టి, అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని నాడు డిమాండ్ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ అధికారులు కాసులకి కక్కుర్తి పడి తప్పుడు సర్వేలు చేపట్టి అర్హులైన రైతులను నష్టపరిచారన్నారు. ఉప ముఖ్యమంత్రి ఇలాకాలోనే ఈ రకంగా రైతుల నష్టపోయారంటే ఇతర ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. పంట వేయకపోయినా పరిహారం అందే రైతుల జాబితాను వెంటనే తొలగించి అర్హులైన వారిని ఆ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మెరక భూములు కొట్టుకుపోయాయని, భూమి లేని వారికి పరిహారం అందించే వ్యవహారాన్ని నిలిపివేయాలన్నారు. కాసులకు కకృత్తి పడి రైతులకు నష్టం చేసిన వ్యవసాయ విస్తరణ అధికారిని వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. అప్పటి మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉపముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో కూడా వ్యవసాయ అధికారుల ఇష్టారాజ్యం వ్యవహరించి రైతులకు నష్టంగా కలిగించిన తీరును బట్టి కాంగ్రెస్ పాలనపై మచ్చ ఏర్పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి అవినీతికి పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ , మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 23 :** మంగళ వారం చేపల వేటకు వెళ్లి గల్లంతయిన రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన దంతాల వెంకటేశ్వరరావు మృత దేహం బుధవారం బనిగండ్లపాడు కట్టలేరు బ్రిడ్జి సమీపంలో లభ్యమైనట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన దంతాల వెంకటేశ్వరరావు మంగళ వారం చేపల వేటకెళ్ళి కట్టలేరులో గల్లంతయిన విషయం విధితమే. మంగళవారం నుండి స్థానిక పోలీసుల ఆధ్వర్యం లో గజఈతగాళ్లు ఉధృత గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం బుధవారం లభ్యం అయినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి నట్లు ఎస్సై తెలిపారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ



**చంద్రుగొండ అక్టోబర్ 23 నవభూమి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం, చేసుకోవాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సూచించారు. బుధవారం చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి, ఇంటింటికి వెళ్లి సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ అయ్యన్నపాలెం, సీతాయిగూడెం గ్రామాల మధ్య ఎదుళ్లవాగుపై రూ. 1.60కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ తాను ముందు వరుసలో ఉంటానన్నాడు. ప్రజా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, నేరుగా పరిష్కరిస్తామన్నాడు. కార్యక్రమంలో ఎంపిడిఓ అశోక్, అక్బర్, నాయకులు, అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, రసూల్, శివ ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ఆశ్రమం శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం వారి మరో మైలు రాయి

**షాద్‌నగర్-నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బుధవారం మరొక మైలురాయిని చేరింది. గత మూడు నెలల క్రితం ఆశ్రమానికి చేరుకున్న హైమావతి అనే యువతి ఇప్పుడు కోలుకొని వారి స్వగ్రామం షాద్నగర్ అని తెలుపగా జడ్చెర్ల సీఐ ఆది రెడ్డి గారి అనుమతితో వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పడం జరిగింది. మతిస్థిమితం కోల్పోయి బాలనగర్ వద్ద రోడ్డుపై తిరుగుతూ ఎంతో దయనీయమైన స్థితిలో ఉన్న ఆమెను ఆశ్రమ నిర్వాహకులు చిత్తనూరి ఈశ్వర్ ఆశ్రమానికి చేర్చి, ఆమెకు చికిత్స అందించి నేడు వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది. గత 7 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం వారు ఇప్పటి వరకు ఆశ్రమానికి చేరుకున్న 110 మందిని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిత్తనూరి రామకృష్ణ, అశ్రమ సిబ్బంది రాములు, రవి, మని, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ ఉచ్చుల్లో మహిళలు

- ప్రభుత్వమే రుణ సౌకర్యం కల్పించాలి
- బీజేపీ హయాంలో స్త్రీలపై దాడులు తీవ్రతరం
- 4వ మహాసభల్లో ఐదు తీర్మానాలు




**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** మైక్రోఫైనాన్స్ ఉచ్చులో చిక్కుకొని మహిళలు, యువత అవస్థపడుతున్నారని అఖిలభారత ప్రజాతంత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర విధానాల ఫలితంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై 4వ రాష్ట్ర మహాసభల్లో చర్చించామన్నారు. మహాసభల నిర్వహణ వేదిక కొత్తగూడెం క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి, కోశాధికారి ఎస్. పుణ్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మితో కలిసి ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగిత, మహిళా సమస్యలన్నింటిపై ఈ ఈ మహాసభల్లో తీవ్రంగా ధర్చించామన్నారు. కేంద్రంలోని బీజేపీ విధానాలతో మహిళలు ఏ విధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారో కూడా చర్చించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మహిళల విషయంలో ఎలా ఉంది? అనే అంశాలపైన కూడా చర్చించామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సరిగా అమలుకావడం లేదన్నారు. . రాష్ట్రంలో మహిళలపై మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులు అధికమయ్యాయని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు మైక్రోఫైనాన్స్ సంస్థల వైపు మళ్లకుండా ప్రభుత్వమే రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

హామీల అమల్లో కేంద్ర, రాష్ట్రాలు విఫలం

**: మల్లు లక్ష్మి -** హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, నిత్యావసర వస్తువుల ధరలు, మహిళలపై దాడులు పెరిగాయని తెలిపారు. వీటిని అరికట్టడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఇచ్చిన హామీల అమల్లో చిత్తశుద్ధి లేదన్నారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడాన్ని ఐద్వా స్వాగతిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇస్తామన్న రూ.2,500, వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసిందన్నారు. ఆహార సూచిలో భారతదేశం ప్రపంచంలో 107 స్థానంలో ఉందన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెంపుతో మహిళల్లో రక్తహీనత పెరుగుతోంది కాబట్టి ఆహారభద్రత చట్టాన్ని అమలు చేసి అందరికీ ఆహారం అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సాధికరత భాగంగా చట్టసభల్లో స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నిరంగాల్లో సమాస అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అర్హత కలిగినవారందరికీ ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలన్నారు. 125 గజాల ఇంటి స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణానికి రూ. 5లక్షలు, కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళా అక్షరాస్యత తక్కువగా ఉందన్నారు. పాఠశాలలు, హాస్టల్స్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**ప్రభుత్వాల వైఫల్యంతోనే మహిళలపై దాడులు: ఎస్. పుణ్యవత్**

ప్రభుత్వాల వైఫల్యంతోనే మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి ఆరోపించారు. ఈ మహాసభల్లో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలపై రిపోర్టులు అధికంగా వచ్చాయని, బాధితులకు అండగా నిలవడంలో ఐద్వా ముందుందన్నారు. స్త్రీలపై జరుగుతున్న దాడులకు స్వతిరేకంగా పెద్ద ఎత్తున క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో బర్రెలక్క లాంటి వాళ్లు ప్రభుత్వాలను నమ్ముకోవడం కన్నా గేదెలు కాసుకోవడం ఉత్తమమని నిరసన తెలిపారన్నారు. రాష్ట్రంలో 8 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు లేవన్నారు. అలాంటి సమస్యలన్నీ పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1974లో మొదటి రాష్ట్ర మహాసభలకు వేదికైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తిరిగి 2024లో తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు కొత్తగూడెంలో నిర్వహించడం విశేషమున్నారు. నాటి సభలను ఏలూరి జయమ్మ, కొండపల్లి దుర్గమ్మ, స్వరాజ్యేశ్వరమ్మ నాయకత్వంలో నిర్వహించారని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు స్త్రీల సమానహక్కుల కోసం బద్వ పోరాటం చేస్తోందన్నారు. సార వ్యతిరేక, అక్షరాస్యత ఉద్యమాల వంటివెన్నో చేసిందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా వ్యాపారులు నిబంధనలు పాటించాలి

- అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్





**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 23 :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, విధ్యుత్ శాఖ దీఈ తో కలసి బాణసంచా దుకాణాల దారులతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్, మున్సిపల్, అగ్ని మాపక శాఖలు, విద్యుత్ శాఖ నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దుకాణదారులు తప్పని సరిగా తమ లైసెన్సులను రెన్యువల్ చేయించుకోవాలని చెప్పారు. బాణసంచా దుకాణదారులు బకెట్‌లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు.

నిబంధనలు..

?? టపాసుల దుకాణానికి ఆన్‌లైన్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయానికి అక్టోబర్ 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి.

?? టపాసుల దుకాణానికి నిర్ధేశిత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. విధ్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల %చీుజ% అనుమతి తప్పనిసరి.

?? ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి.

?? ప్రతీ దుకాణం వద్ద ఫైర్ ఎక్స్‌టెన్షనల్ (అగ్నిమాపక పరికరాలు) తప్పనిసరిగా ఉంచాలి.

?? 200 లీటర్ల వాటర్ బ్యారల్ ఉంచాలి. నాలుగు ఇసుక బకెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఆరు నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి.

?? దుకాణంలో పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు.

?? ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు

దుకాణాల వద్ద ఉంచరాదు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి.

?? దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి.

?? గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి

?? దుకాణాలను జనావాసాల మధ్య ఏర్పాటు చేయరాదు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి







**ముదిగొండ, నవభూమి, అక్టోబర్23:** ముదిగొండ మండలంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, దేవరపల్లి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం చల్లపల్లి గార్డెన్స్ లో జరిగిన చల్లపల్లి రాధమ్మ దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## నర్సరీ ప్లాంట్‌ను పరిశీలించిన ఎంపీడీఓ కుసుమ, మాధురి

**కల్వకుర్తి,అక్టోబర్ 23, (నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో గల నర్సరీ ప్లాంట్ ను బుధవారం ఎంపీడీఓ కుసుమ.మాధురి సందర్శించి పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని,నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు.మొక్కలను పెంచడం వలన అవి చెడువాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ.ఈ వాగ్దేవి,పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు

## నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**మంచిర్యాల జిల్లా అక్టోబర్ 23 (నవభూమి):** భీమారం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే.శ్వేతను స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కే.శ్వేత మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు సమన్వయకర్తలుగా, ప్రజల సమస్యలు పరిష్కరించే వారదులుగా ఉండాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు పోగుల మల్లేష్, ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు, కోశాధికారి నంది శివ కుమార్,కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, కృష్ణమూర్తి లు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అయ్యప్ప 16వ అన్న ప్రసాద వితరణ

- శరణు ఘోషతో మారుమోగుతున్న అన్న ప్రసాద వేదిక





**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 23:** ఖమ్మంలోని వీడియోస్ కాలనీలో గురుస్వామి రాంప్రసాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న ప్రసాద వేదిక ప్రతిరోజు శరణు ఘోషతో మారుమోగుతోంది. వేలాదిమంది అయ్యప్పలు అన్న ప్రసాదం స్వీకరించి ఆనందంతో అన్నదాత సుఖీభవ అంటుండగా తిన్నదాతా జాయిభవ అంటూ వితరణ చేసిన వారు మారు పలుకుతున్నారు. అన్న ప్రసాద్ వితరణ అంటే అది ఒక మహాయోగం ఆ యోగంలో తరించిన వారిలో ఆధ్యులు డొక్కా సీతమ్మ గారు ఇంకా జిల్లెల్లముడి అమ్మగారు మరెందరో సదాపూర్ణే అంటూ అన్న వితరణ వేదిక మారుమోగుతుండగా అన్నపూర్ణమ్మ కృప కోసం కృషి చేసే వారు అనేకులు వారు ఎందరో..సమర్పణ చేయడంలో ఒక ఆనందం ఉంది. ఇది కేవలం ఆహారం అందించడమే కాదు. మీ భౌతిక శరీరాన్ని 'అన్నమయ కోశం లేదా ఆహార శరీరం అని పిలుస్తాము, ఎందుకంటే ఇది ఆహార పోషకాలతో నిర్మించబడింది. కాబట్టి, మీరు అన్నసమర్పణతో శరీరం తిరిగి ఉత్తేజితంగా మారి దైవీక కార్యక్రమాలకు సన్నద్ధం అవుతుంది చేస్తే. తిన్నవారు అన్నదాత సుఖీభవ అంటూ అన్న ప్రసాద వితరణ చేసిన వారిని కొనియాడుతారు.. అన్నపూర్ణే సదాపూర్ణే అంటూ మనం నిత్యం ప్రార్థించే అమ్మ అన్నపూర్ణమ్మ సైతం అన్న సంతర్పణ చూసి అత్యంత ఆనందం చెందుతుంది. మాలధారణం నియమాల తోరణం మనిషి ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి అందులో ఆధ్యాత్మికం దైవికం గా సంక్రమించే ఒక మార్గం దేవుని అనుమతి లేనిదే ఏ వ్యక్తి కూడా ఆ మార్గాన్ని అనుసరించలేడు అలా అనుసరించే వారిలో ఖమ్మం అయ్యప్పలు ఎందరో వారికి అన్న సంతర్పణ చేయడానికి పూనుకొని గత 16 సంవత్సరాలుగా భక్తి భావంతో మహా మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు తాంద్ర రాంప్రసాద్ గురుస్వామి.. ఈ గురు స్వామి మరి కొందరు స్వాములతో మమేకమై గత 16 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధారణ వేసుకున్న స్వాములకు ఖమ్మంలోని వీడియోస్ కాలనీలో గల పాత వెంకటేశ్వర థియేటర్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వేలాది అయ్యప్పలు మాల ధారణ కాలంలో వీరి అన్న సంతర్పణలో సంతృప్తిగా భుజిస్తూ స్వామి శరణం అంటూ సాగుతున్నారు. అక్టోబర్ నవంబర్ జనవరి మాసాల్లో దాదాపు 100 రోజులు ఈ అన్న సందర్భంగా ఎటువంటి ఆటంకం లేకుండా సాగిస్తున్నారు రాంప్రసాద్ గురుస్వామి ఈ స్వామికి మరికొందరు స్వాములు ఆర్థికంగానూ.. సేవ పరంగాను వారి యొక్క చేయూతను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం కొనసాగించడంలో ఎందరో సహకారం ఉందని వారందరికీ తన ధన్యవాదాలు అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయని రాంప్రసాద్ గురుస్వామి పేర్కొన్నారు ..

అయ్యప్పల రక్తదానం..మాధవ సేవ తోపాటు మానవ సేవ అన్నట్లుగా ఈ ఏడాది కొందరు స్వాములు రక్తదానం కార్యక్రమం చేపట్టి దాన్ని విజయవంతం చేశారు. స్వాములే కాకుండా ఇతరులు సైతం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రక్త దాతలుగా నిలిచారు. వీరిలో కొందరు రక్తదానం అనంతరం మాల ధారణ చేయడం విశేషం.

# ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ నిర్వహణకు పక్కా చర్యలు

- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్
- సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే
- సమగ్ర కులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్






**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్ 23:** సమగ్ర కులాల స్థితిగతులు తెలుసు కునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ బాల మాయదేవితో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర కులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో చేపట్టిన సమీక్షకు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ జరపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమగ్ర కులాల సర్వే చేపట్టిందని అన్నారు. కులగణన కేంద్రం పరిధిలో ఉందని తెలిపారు. బీసీలే కాకుండా మైనారిటీ, ఎస్సి, ఎస్టి మొదలగు అన్ని కులాల సమగ్ర వివరాలకు సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా కమిషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కమీషన్ పర్యటనకు సంబంధించిన వివరాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని , కమీషన్ పర్యటించే ప్రాంతం, ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరుగుతుందనే వివరాలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలనే విషయమై షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని బీసీ కమీషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అదే విధంగా జిల్లాల్లో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం జిల్లాల బిసి సంక్షేమ అధికారులు, ఒక నివేదికను కమీషన్ కు అందించాలని అన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు స్టేజిపై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిసెంబర్ 9 లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించు కోవాలని అన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆన్లైన్ ఓపెన్ హౌస్










**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈ నెల 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నుండి 31వ తారీకు వరకు జరిగే కార్యక్రమాల నిర్వహణ లో భాగంగా బుధవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆన్లైన్ ఓపెన్ హౌస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆయుధాలు, బాంబు డిస్పోజల్ సామాగ్రి,పోలీస్ జాగిలాల ప్రదర్శనతో పాటు వాటి వినియోగం గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు ప్రత్యక్షంగా ఈ ఓపెన్ హౌస్ ను వీక్షించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ చేస్తున్న ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ పనితీరు ప్రజలకు, విద్యార్థులకు తెలిసే విధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం పోలీస్ శాఖ ప్రజలకు అండగా ఉంటుందన్నారు.

## గజలక్ష్మి అమ్మవారి కటాక్షంతో అష్టైశ్వర్యాలు పొందాలి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)** డివిజన్ లిటిల్ స్టార్ స్కూల్స్ గ్రౌండ్ నందు ఒరిస్సా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గజలక్ష్మి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాఠశాలల అభివృద్ధి పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- పాఠశాల అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపునకు చర్యలు
- అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 23:** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలో మొత్తం 955 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టగా, 801 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని, 147 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయని, పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో డి.ఎం.ఎఫ్.టి. క్రింద నిధులు అందుబాటులో ఉన్నాయని, పనుల పురోగతి ప్రకారం వెంట వెంటనే బిల్లుల చెల్లింపు పూర్తి చేస్తామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి ఎంపిడిఓల దగ్గర నిధులు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో సమీక్షలు నిర్వహించి అభివృద్ధి పనులకు సంబంధించిన చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు, ఎన్ని పనులు పూర్తి చేశాము, చెల్లింపులు ఎన్ని జరిగాయి, మొదలగు అంశాలను ఎప్పటి కప్పుడు రివ్యూ చేసుకోవాలని అన్నారు. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులు చేసేందుకు ముందస్తుగా అడ్వాన్స్ క్రింద 16 కోట్ల 18 లక్షలు మంజూరు చేశామని, వీటి చెల్లింపుల వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలోని ఎంపిడిఓలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టె పనుల కోసం 12 కోట్ల 28 లక్షలు విడుదల చేయగా ఇప్పటి వరకు 6 కోట్ల 49 లక్షల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని, 4 కోట్ల 49 లక్షల వరకు ఎంపీడీవోలు వద్ద అందుబాటులో ఉన్నాయని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 49 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమీక్షించి, పనులు త్వరగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, విద్యాశాఖ ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, అధికారులు, ఎంపిడిఓలు, ఎం.ఈ.ఓలు, ఇంజనీరింగ్ శాఖల ఈ.ఈ., డి.ఈ., ఏ.ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై
# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా

- రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటం ఆడొద్దు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా







**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని, ఫీజు బకాయిల విడుదల పై ప్రభుత్వం చేస్తున్న జాప్యం సరికాదని, గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు, నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని లేని యెడల విద్యార్థుల సమీకరించి భవిష్యత్తును ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 27 లోపు బకాయిలు చెల్లించకపోతే చలో ఇంద్ర పార్క్ కార్యక్రమం నిర్వహించే హైదరాబాద్ నీ దిగ్బంధనం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరక అజిత్, షాహిద్, గుగులోత్ వంశీ, పవన్ సాయి, సృజన్, బానోత్ శ్రీను, వినయ్, నాగేంద్రబాబు,

## పోలీస్ శిక్షణ కేంద్రంలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్

**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 23:** అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ఉద్దేశమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో సివిల్, ఎఆర్ పోలీసులు, మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ బుధవారం నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ఉద్దేశాన్ని సిబ్బందకి వివరించారు. తొలుత ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్‌మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది, ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.










## వ్యవసాయ డీలర్లకు దేశీ ధ్రువపత్రాల పంపిణీ



**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన డీలర్లు తప్పనిసరిగా డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ (దేశీ) ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదిక నందు ఏడవ బ్యాచ్ దేశీ సభ్యుల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలో40 మంది వ్యవసాయ, అనుబంధ రంగాల డీలర్లకు దేశీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వీరందరూ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు.దీనిలో భాగంగా 7వ బ్యాచ్లో జిల్లాలోని 40 మందికి శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేస్తున్న వారికి దేశీ పేరుతో 12 నెలల డిప్లమో కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయశాఖలో పనిచేసిన అనుభవజ్ఞులైన అధికారులు, శాస్త్రవేత్తలతో వారానికి ఒకరోజు చొప్పున (ఆదివారం) 48 వారాల శిక్షణ ఇస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు గురించి భూసార పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలను, నీటి యాజమాన్యం గురించి సభ్యులకు కలెక్టర్ వివరంగా తెలిపారు. దేశీ సభ్యులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతాంగానికి తెలియపరచి సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని, ఎప్పుడూ ఒకే పంట మీద ఆధారపడకుండా రైతులకు ఎక్కువ ఆదాయం అందించే మునగ, వెదురు,



కూరగాయ పంటలైన టమాట, బెండ మరియు దోశ తదితర పంటలను సేంద్రీయ పదార్థాలైన పచ్చి రొట్టె ఎరువులు, బయో ఫెర్టిలైజర్స్ ( జీవన ఎరువులు) ఎక్కువగా వినియోగించి ప్రజలకు ఆరోగ్యమైన పంటలు అందించి తద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. రసాయన ఎరువులు తగ్గించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధ్రువపత్రాలు అందుకున్న దేశీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ సభ్యులకు మునగ సాగు మరియు దాని ద్వారా వచ్చే ఆదాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ డేవిడ్ జయపాల్ దేశి వ్యవసాయ కోర్సు శిక్షకుడు, జి దీపక్ మండల వ్యవసాయ అధికారి జూలూరుపాడు, రాజేశ్వరి మండల వ్యవసాయధికారి చు%శీ%చుపల్లి, రంజిత్ టెక్నికల్ అసిస్టెంట్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

## చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

■ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని న్యాయమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్ లో భాగంగ బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెంలో ఉన్న చిన్న బజార్, పెద్ద



బజారులలోని కిరణం షాపు, షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలలో ఆకస్మిక తనికి నిర్వహించారు. తనిఖీలలో భాగంగ చిన్న బజారులో ఉన్న రాయల్ కిరాణా షాపులో బాల కార్మికుడిని గుర్తించారు. బాలుడు వివరాలను తెలుసుకొని అతడి తల్లిని పిలిపించి తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఆదేశించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని కిరాణా షాప్ యజమానిని న్యాయమూర్తి హెచ్చరించారు. ఆ బాలుడిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించే బాధ్యతను యజమాని మరియు తల్లి తీసుకొని స్కూల్ లో అడ్మిషన్ చేయించిన వివరాలను తెలియపరచాలని ఆదేశించారు. ఈ తనికిలో భాగంగ కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్

**పాల్వంచ అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని సబ్ స్టేషన్ కు చెందిన ఎలక్ట్రిసిటీ ఉద్యోగి లంచం తీసుకుంటుండగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏసీబీ డీఎస్పీ రమేష్ బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మండలం లోని కరక వాగు గ్రామానికి చెందిన బాధితులు నూతన ఇంటి నిర్మాణం పనుల్లో దగ్గరలో ఉండే తన బంధువు ఇంటి నుంచి కరెంట్ ను తీసుకొని వాడుకుంటున్న క్రమంలో పాల్వంచకి చెందిన ఎలక్ట్రిసిటీ ఉద్యోగి నాగరాజు సమాచారం తెలుసుకొని విద్యుత్ శాఖ అనుమతులు లేకుండా అక్రమంగా కరెంట్ వాడుకోవడంతో బాధితుడి పై విద్యుత్ శాఖ నియమాల ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించాడు. తన నూతన ఇంటి నిర్మాణానికి



విద్యుత్ సరఫరాకు కరెంట్ మీటర్ కేటాయించాలని బాధితులు కోరినప్పటికీ ముందుగా అక్రమంగా కరెంట్ వాడినందుకు కేసు నమోదు చేస్తామని, లేదంటే తనకు కొంత మొత్తాన్ని ఇవ్వాలని నాగరాజు డిమాండ్ చేశాడు. అధిక మొత్తంలో లంచం డిమాండ్ చేయడంతో అంత ఇవ్వలేమని 26 వేల రూపాయలు ఇస్తామని ఒప్పుకున్నారు. విద్యుత్ అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేని, అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం సబ్ స్టేషన్ లో బాధితుల వద్ద 26 వేల రూపాయలు లంచం తీసుకుంటున్న తరుణంలో రెడ్ హ్యాండెడ్ గా విద్యుత్ ఉద్యోగి నాగరాజుని పట్టుకొని, అతని వద్ద నుండి 26 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని, అతనిని అదుపులోకి తీసుకున్నారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు తాము చేయాల్సిన పనికి డబ్బులు డిమాండ్ చేసినట్లయితే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించాలని డి ఎస్ పి రమేష్ కోరారు.